క్లుప్తంగా

ప్రత్యేక పూజలు


షిర్డీ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గజపతినగరం: పురిటిపెంట గ్రామం, మూరు తీనగర్ కాలనీలోని షిర్డీ సాయి బాబా ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే గజపతినగరం, పురిటిపెంట గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని సాయిబాబాకు అభిషేకాలు, పూజలు చేశారు.

ఆర్థిక సహాయం


బాధితుడికి నగదు అందజేస్తున్న మన నేస్తం సంస్థ సభ్యులు

వేపాడ: మండల కేంద్రం వేపాడకు చెందిన లావేటి అప్పారావు 15 రోజుల క్రితం చెట్టుపై నుంచి జారి పడిపోవడంతో గాయాల పాలయ్యాడు. వైద్య ఖర్చుల నిమిత్తం వేపాడకు చెందిన మన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. బాధితుడికి స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం నగదు అందజేశారు. దాతలకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

తగాదాలకు దూరంగా ఉండాలి



పాటూరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాజేష్

వేపాడ: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, ఎన్నికల అంశానికి సంబంధించి తగాదాలకు పోకుండా యువత, పెద్దలు అంతా సంయమనం పాటించాలని, తగాదాలకు దూరంగా ఉండాలని వల్లంపూడి ఎస్‌ఐ రాజేష్ ప్రజలను కోరారు. అరిగిపాలెం, సోంపురం, జాకేరు, గుడివాడ, పాటూరు, బొద్దాం, ఓబలయ్యపాలెం, ముకుందపురం గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఎన్నికల కోడ్ ఇంకా అమలులో ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. యువత అనవసర తగదాల్లో తలదూర్చి కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.

19 నుంచి పైడితల్లి అమ్మవారి పండగ

మెరకముడిదాం: మండలంలోని ఇప్పలవలసలో గ్రామదేవత పైడితల్లి అమ్మవారి పండగను ఈనెల 19, 20, 21వ తేదీల్లో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గురువారం తెలిపారు. వందేళ్ల క్రితం పండగ నిర్వహించారని, మళ్లీ ఇప్పుడు నిర్వహిస్తున్న ట్లు పేర్కొన్నారు. పండగ నేపథ్యంలో మూడు రోజులూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నామని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ముమ్మరంగా వేసవి దుక్కులు


కళ్లేపల్లిలో దుక్కు దున్నుతున్న రైతు

లక్కవరపుకోట: వర్షాలు కురుస్తుండడంతో రైతులు వేసవి దుక్కులను చేసే పనిలో నిమగ్నమయ్యారు. వేసవి దుక్కుల వల్ల కలుపు నివారణతో పాటు భూమిలో తేమశాతవ వృద్ధి చెందుతుందని ఏఓ స్వాతికుమారి తెలిపారు. నువ్వు పంట సాగుకు ఇది మంచి అదును అని చెప్పారు.అలాగే భూసారం పెంచేందుకు పిల్లిపెసర, బొబ్బర్లు,ఉలవులు తదితర పంటలను సాగు చేయాలని సూచించారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

బాడంగి: పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్మీడియట్ చదివేందుకు స్థానిక ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ సీహెచ్ విజయకుమారి ఓ ప్రకటనలో గురువారం కోరారు. కళాశాలలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంతో పాటు ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, వాటిల్లో మొత్తం 160 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు తొలి విడత ప్రవేశాలు జరుగుతాయని, విద్యార్థులు త్వరగా కళాశాలను సంప్రదించి, ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయం


జామి: జామిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి సామ్రాజ్యలక్ష్మి


బొండపల్లి: బొండపల్లిలో వృద్ధులకు బీసీజీ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది


మెరకముడిదాం: మెరకముడిదాం సచివాలయంలో వృద్ధుడికి వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది


గజపతినగరం: గజపతినగరంలో బీసీజీ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

జామి: క్షయ (టీబీ) వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా వయోజనులందరికీ బీసీజీ (బాసిల్లస్- కాల్మెట్ -గురిన్) వ్యాక్సిన్ వేస్తు న్నామని జామి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.సామ్రా జ్యలక్ష్మి తెలిపారు. జామి పీహె చ్‌సీ పరిధిలో బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. పీహెచ్‌సీ పరిధిలో 650 మంది వయో జనులకు తొలిరోజు వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి చెప్పారు. జామి మండల కేంద్రం లోని కొత్తల వారి వీధి రామాలయం వద్ద చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిదేళ్లుగా టీబీతో బాధపడుతూ చికిత్స పొందిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నామని, ప్రతీ గురువారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

టీకా తప్పనిసరి

బొండపల్లి: క్షయ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు వయోజనులు, దూమపానం చేసే వారు తప్పనిసరిగా బీసీజీ టీకాలు వేసుకోవాలని బొండపల్లి పీహెచ్ సీ వైద్యాధికారులు సత్యనారాయణ, ఎస్.సమీర అన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో 60 ఏళ్లు పైబడిన 700 మందిని గుర్తించి, వారందరికీ గురువారం బీసీజీ టీకాలు వేశామని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రాజ్‌గోపాల్, ఎస్.ఏ. భాషా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

490 మందికి వ్యాక్సినేషన్

మెరకముడిదాం: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని ఏడు సచివాలయాల్లో 490 మందికి గురువారం బీసీజీ వ్యాక్సిన్ వేశామని వైద్యాధికారి అజిత్‌బాబు తెలిపారు. వైద్యాధికారి అజిత్‌బాబు మాట్లాడుతూ 2025 నాటికి క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. 18 ఏళ్లు పైబడినొవారికి, టీబీ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, దూమపామనం చేసేవారికి, 60 ఏళ్లు పైబడిన వారికి, బీఎంఐ తగ్గిన వారికి వ్యాక్సిన్ వేస్తున్నామని తెలి పారు. పీహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

గజపతినగరంలో...

గజపతినగరం: క్షయ నివారణే లక్ష్యంగా 18ఏళ్లు దాటిన వారందరికీ బీసీజీ వ్యాక్సిన్ వేస్తున్నామని డాక్టర్ పుష్పాంజలి తెలిపారు. గజపతినగరం,పురిటిపెంట వెల్‌నెస్ సెంటర్లలో గురువారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్త సూర్య, నరసయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.


గంట్యాడ: పెదవేమలిలో వృద్ధురాలికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


వేపాడ: వల్లంపూడిలో వయోజనులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

గంట్యాడ మండలంలో...

గంట్యాడ: మండలంలోని పలు విలేజ్ క్లినిక్‌లలో బీసీజీ వ్యాక్సినేషన్ గురువారం ప్రారంభమైంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, మందులు వాడి క్షయ వ్యాధి తగ్గిన వారికి, దూమపానం చేసే వారికి ముందుగా ఈ వ్యాక్సిన్ వేస్తున్నారు.

వేపాడ మండలంలో...

వేపాడ: మండలంలోని బొద్దాం పీహెచ్‌సీ పరిధిలోని కొండగండుబూడి పంచాయతీ మధుర గ్రామం పాతఊరులో, వేపాడ పీహెచ్‌సీ పరిధి వల్లంపూడి, సింగరాయి గ్రామాల్లో వైద్యాధికారులు రమాదేవీ,శివానీ, ధరణి ఆధ్వర్యంలో గురువారం బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌ఓ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 59 మంది ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అవంతి కళాశాల అధ్యాపకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): నెల్లూరు శ్రీసిటీకి చెందిన ఏసీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు ఈ-పాక్, డైకిన్ ఆధ్వర్యంలో గరివిడి అవంతి సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కళాశాలలోని అన్ని విభాగాల డిప్లమా విద్యార్థులు 107 మంది రాత పరీక్ష, ఇంటర్వ్యూ లకు హాజరు కాగా, 59 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ తెలిపారు. ఎంపికైన వారికి నియామకపత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, కళాశాల ఏఓ అనిల్ కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి ఎస్.చంద్రశేఖర్, ఈ-పాక్, డైకిన్ కంపెనీల హెచ్‌ఆర్ బృందం జి.చిట్టిబాబ ు,డి.ఆర్.ఎం పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగించుకోండి

చీపురుపల్లిరూరల్(గరివిడి): వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు, చిన్నారులంతా సద్వినియోగం చేసుకోవాలని గరివిడి శాఖా గ్రంథాలయంలో లైబ్రేరి యన్ ఎం.ఉషారాణి సూచించారు. గరివి డి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని విశ్రాంత ఉపాధ్యా యుడు కె.పాపారావుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 7 వరకు విజ్ఞాన శిబిరం కొనసాగుతుందని చెప్పారు. ఈశిబిరంలో విద్యార్థులు, చిన్నారులకు రోజూ చిత్రలేఖనం, పుస్తకపఠనం, స్టోరీ టెల్లింగ్, పేపర్ క్రాఫ్ట్, హ్యాండ్ రైటింగ్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తామని, క్విజ్, తదితర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గుర్లలో..

గుర్ల: స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ రామారావు సూచించారు. గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, పుస్తకపఠనంపై అవగాహన కల్పించనున్నామని చెప్పారు. వైకుంఠపాళి, చదరం గం, క్యారమ్ బోర్డు ఇతర ఆటల పరికరాలు అందుబాటులో ఉన్నాయని, చిన్నారులు ఆటలు కూడా ఆడుకోవచ్చని తెలిపారు. ఈశిబిరం 24 రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.


చీపురుపల్లిరూరల్(గరివిడి): విద్యార్థులక్కు అవగాహన కల్పిస్తున్న లైబ్రేరియన్ ఉషారాణి, విశ్రాంత ఉపాధ్యాయుడు పాపారావు


గుర్ల: వైకుంఠపాళి, క్యారమ్ బోర్డు గేమ్ ఆడుతున్న చిన్నారులు

ఏసీఎం ద్రావణం పిచికారీ

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి పంచాయతీ పరిధి పాతవూరు, చిట్టివానిపాలెం, శొంఠివానిపాలెం గిరిజన గ్రామాల్లో దోమల నివారణకు ఏసీఎం ద్రావణాన్ని బొద్దాం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం పిచికారీ చేశారు. నివాస పరిసరాలు, ఇళ్లలో ఈ ద్రావణాన్ని పిచికారీ చేశారు. కార్యక్రమాన్ని జోనల్ మలేరియా అధికారి(జెడ్‌ఎంఓ) ఎం.శాంతి ప్రభ, జిల్లా మలేరియా అధికారి వై.మణి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏసీఎం ద్రావణం పిచికారీ చేయడం వల్ల 45 రోజులపాటు దోమలు రాకుండా నివారించవచ్చని, రెండో విడత 45 రోజుల తర్వాత పిచికారీ చేయిస్తామని చెప్పారు. ఇళ్ల గోడలకు మూడునెలలపాటు సున్నాలు వేయకూడదని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, దోమతెరలను వినియోగించాలని సూచించారు. బొద్దాం పీహెచ్‌సీ వైద్యులు రమాదేవి, శివాని, సూపర్‌వైజర్ మూర్తి, హెచ్‌ఎస్‌లు దాలినాయుడు, శేఖర్‌బాబు, వెంకటరావు, రాజశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీలు సత్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


పాతవూరులో గిరిజనులకు సూచనలు చేస్తున్న జెడ్‌ఎంఓ శాంతి ప్రభ

ఘనంగా ముత్యాలమ్మ పండగ

వేపాడ: మండలంలోని బొద్దాంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి పండగ గురువారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుంచి అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

ముందే వచ్చిన వానలు

- ఆశా జనకంగా నువ్వు, చెరకు పంటలు


వేపాడలో ఆశజనకంగా ఉన్న నువ్వు పంట

శృంగవరపుకోట: ఎండల దాటికి అల్లాడిపోతున్న జనానికి నైరుతి రుతుపవనాలు వల్ల కురుస్తున్న వర్షాలు ఉపశమనం కలిగించాయి. వర్షాలు వాతావరణాన్ని చల్లబరచడంతో పాటూ, అందరినీ సేదతీర్చాయి. మే నెలలో కురిసిన వర్షాలతో ఎండల తీవ్రత కాస్తంత తగ్గుముఖం పట్టింది. ఈయేడాది భయంకరంగా పెరిగిన ఎండలతో భయపడ్డ జనం ఇప్పుడు కాస్త కుదుటపడ్డారు. మే నెలలో కురిసిన వర్షాలతో పశువులకు పచ్చిమేత ఇబ్బందులు తీరాయి. చెరువుల్లో, గెడ్డల్లో కాస్తంత నీళ్లు చేరడంతో జీవాలకు తాగునీటి తిప్పలు తప్పాయి. వేసవి నువ్వు పంటకు అడపా దడపా కురిసిన వర్షాలు అనుకూలంగా పరిణమించాయి. వర్షాల జోరు పెరగకుండా ఉంటే నువ్వు పంటతో లాభాలు వస్తాయంటూ రైతులు చెబుతున్నారు. ఎండలతో మండిపోతున్న తరుణంలో ఈనెల 4న 3.8మిలీమీటర్లు, 7వ తేదీన 15.9 మిల్లీమీటర్లు, 10వ తేదీన 51.6 మిల్లీమీటర్లు, 14వ తేదీన 15,8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. దీంతో ఎండల తీవ్రత తగ్గింది. మామిడి, చెరుకు, నువ్వు పంటలకు కాస్తంత ఊపిరి పోశాయి.

డెంగీపై అప్రమత్తంగా ఉండండి



బొండపల్లి: బొండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు,సిబ్బంది


చీపురుపల్లిరూరల్(గరివిడి): తాటిగూడ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది


కొత్తవలస: వియ్యంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది


బొండపల్లి: గొట్లాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ చేస్తున్న కొట్టాం పీహెచ్‌సీ సిబ్బంది


కొత్తవలస: కొత్తవలసలో అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

బొండపల్లి: ప్రాణాంతక డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎల్. సత్యనారాయణ, ఎస్.సమీర సూచించారు. జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా బొండప ల్లితో పాటు,గొట్లాం గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక వ్యాధులకు దోమలే కారణమన్నారు. దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నివాస పరిసరాల చుట్టూ మురుగు నీరు నిల్వలేకుండా చూసు కోవాలని చెప్పారు. కొబ్బరి బోండాల చిప్పలతో పాటు, పనికిరాని టైర్లు ఇంటి పరిసరాల్లో ఉంచవద్దని సూచించారు. సీహెచ్‌ఓ రాజ్‌గోపాల్, వైద్య సిబ్బంది ఎస్.ఏ.భాషా, బి.విశేశ్వరరావు, వసంత లక్ష్మి, సీహెచ్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దోమ కాటు ఆరోగ్యానికి చేటు

కొత్తవలస: దోమ కాటు ఆరోగ్యానికి చేటు అని స్థానిక, వియ్యంపేట పీహెచ్‌సీల వైద్యాధికారులు సీతల్‌వర్మ, సింహాద్రినాయుడు అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా వైద్యాధికారుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలను నివారించవచ్చని అన్నారు. ఆయా పీహెచ్‌సీల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేపాడ మండలంలో..

వేపాడ: జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా మండలంలోని వేపాడ, బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వేపాడ, వల్లంపూడి, కొండగంగు బూడి గ్రామాల్లో వైద్యాధికారులు ధరణి, రమాదేవి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారులు మాట్లాడు తూ డెంగీ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందన్నారు. దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వారంలో ఒకరో జు డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. జ్వరం, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు వంటివి డెంగీ వ్యాధి లక్షణాలని, ఈ లక్షణాలు ఉంటే తక్షణమే డాక్టర్లను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని, లేదంటే వ్యాధి ప్రాణాంతకం మారిపోయే ప్రమాదముందన్నారు. సీహెచ్‌ఓ ఆంజనే యులు, హెల్త్ సూపర్‌వైజర్ మూర్తి, సిబ్బంది, కొండగంగుబూడిలో జోనల్ మలేరియా అధికారి ఎం.శాంతిప్రభ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులకు చెక్

చీపురుపల్లిరూరల్(గరివిడి): పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల దోమలను నియంత్రించవచ్చని, తద్వారా చాలా వరకు వ్యాధుల బారిన పడకుండా ఉండవ చ్చని వైద్యాధికారి ఎన్.దీప్తి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా గరివిడి మండలంలోని తాటిగూడ గ్రామంలో గురువారం అవగా హన ర్యాలీ నిర్వహించారు. డెంగీ, టైఫాయిడ్,మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు దోమల వల్లే వ్యాపిస్తాయని, దోమల నివారణకు తీసుకోవా ల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

కొత్తవలసలో...

కొత్తవలస: జాతీయ డెంగీ దినం సందర్భంగా కొత్తవలస, వియ్యంపేటలో ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు సీతల్‌వర్మ, సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వృధా నీటి నిర్మూలనే దోమల నివారణకు మార్గమని, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ సాధ్యమని వైద్యులు అన్నారు.ఆయా పీహెచ్‌సీల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్.కోటలో..

లక్కవరపుకోట: జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా మండల కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యాధికారి అనిల్‌కుమమార్ ఆధ్వర్యంలో గురువారం అవగాహ న ర్యాలీ నిర్వహించారు. దోమల నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన అవసరం

శృంగవరపుకోట: డెంగీ వ్యాధిపై అవగాహన అవసరమని కొట్టాం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది గురువారం ప్రచారం చేశారు. జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా డాక్టర్ జె.హారిక, డాక్టర్ బి.శిరీష, డాక్టర్ ఎస్.మానస తదితరుల నేతృత్వంలో ఎస్.కోట పట్టణం, కొట్టాం, బొడ్డవర గ్రామాల్లో గురువారం ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణ కోసం పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అవగాహన అవసరం

శృంగవరపుకోట: డెంగీ వ్యాధిపై అవగాహన అవసరమని కొట్టాం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది గురువారం ప్రచారం చేశారు. జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా డాక్టర్ జె. హారిక, డాక్టర్ బి.శిరీష, డాక్టర్ ఎస్.మానస తదితరుల నేతృత్వంలో ఎస్.కోట పట్టణం, కొట్టాం, బొడ్డవర గ్రామాల్లో గురువారం ర్యాలీ నిర్వహించారు. డెంగీ నివారణ కోసం పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.


లక్కవరపుకోట: ఎల్.కోటలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది


వేపాడ: వేపాడలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ధరణి, తదితరులు


వేపాడ: కొండగంగుబూడిలో ర్యాలీ చేస్తున్న డాక్టర్ రమాదేవి, వైద్య సిబ్బంది